భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 32.0
కనిష్ఠం : 23.0

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
శనివారం 22 నవంబరు 2025



బ్రెయిన్ స్ట్రోక్ వస్తే.. యాక్సిడెంట్ సర్టిఫికెట్

వైద్యుడి నిర్లక్ష్యం.. పెన్షన్‌కు అర్హత కోల్పోయిన వైనం..

టీడీపీ ఇన్‌ఛార్జ్ బాబ్జికి సత్యనారాయణ వినతి

భీమవరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన బర్నికల సత్యనారాయణ వయసు 40 ఏళ్లు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మెదడులో నరాలు కట్ అయ్యాయి. కుడి కన్ను కనిపించదు. ఎడమ చేయి, కాలు పనిచేయదు. మాట్లాడితే చేయి వణుకుతుంది. అప్పుడు కుడి చేత్తో దానిని పట్టుకోవాలి. అతనికి బెడ్ రీడెన్ పెన్షన్ మంజూరుచేయాలి. కాని, వైద్యులు సదరం సర్టిఫికెట్‌లో ఏం రాశారో తెలుసా ? బ్రెయిన్ స్ట్రోక్‌కు బదులు యాక్సిడెంట్ అని నమోదుచేశారు. దీని ఫలితం.. ఆయనకు పెన్షన్ మంజూరు కాలేదు. ఒక వైద్యుడు అయితే రూ.30 వేలు డిమాండ్ చేశారట !. మూడుసార్లు సదరం సర్టిఫికెట్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతం వచ్చిందంటూ నమోదు చేసుకోవడానికి వెళితే రెండేళ్ల ఆగాలంటూ చెప్పుకొచ్చారు. ఈసారి వెళితే ఇప్పటికే మూడుసార్లు ఆధార్ నమోదు అయిపోయిందని చెబుతున్నారు. కొత్తగా ఆధార్ తీసుకోవడం లేదని తేల్చేశారు. పెన్షన్‌కు సత్యనారాయణ పూర్తిగా అనర్హుడయ్యారు. అతనికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె 6, చిన్న కుమార్తె మూడో తరగతి చదువుతున్నారు. ఉపాధి లేదు. స్పందనలోనూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. తాడేపల్లిగూడెంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వలవల బాబ్జి శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో సత్యనారాయణ తన బాధను ఆయనకు వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి వారి విషయంలో వైద్యులు ఎందుకు నిరంకుశంగా వ్యవహరిస్తారోనని పలువురు వాపోయారు.





ముగిసిన కార్తీకం... దీపాలు వదిలిన మహిళలు

భీమవరం టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ముగిసింది. చివరి రోజు శుక్రవారం వేకువజామున పాఢ్యమి ఘడియల్లో మహిళలు కాల్వలు, చెరువులు, గోదావరిలో దీపాలు వదిలారు. పోలి స్వర్గం కథ విని, బ్రాహ్మణులకు స్వయం పాకాలు ఇచ్చారు. చలిగాలులు ఎక్కువగా వున్నప్పటికి మహిళలు తమ పిల్లలతో సహా స్నానాలు ఆచరించి పూజలు చేసుకున్నారు. జిల్లాలోని పంచారామాలతోపాటు ప్రముఖ శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. భీమవరం సోమగుండం చెరువు, జీఅండ్‌వీ కెనాల్‌తోపాటు పలు రేవుల్లో దీపాలు వదులుతున్న మహిళలను చిత్రాల్లో చూడవచ్చు.

సోలార్ సూపర్



- జిల్లాలో 11 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి
- పీఎం సూర్యఘర్‌లో జిల్లాకు నాలుగో స్థానం

నరసాపురం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):జిల్లాలో సోలార్ కాంతులు వెలుగుతున్నాయి. ఏడాది కాలంలో 11 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని జిల్లా నమోదు చేసుకుంది. ఈపీడీసీఎల్ పరిధిలోని జిల్లాలన్నీ కలిపి 100 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి సాధిస్తే అందులో పశ్చిమ 11 మెగావాట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. నరసాపురం సబ్ డివిజన్ నాలుగు, తాడేపల్లిగూడెం నాలుగు, భీమవరం మూడు మెగా మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వచ్చే ఏడాదిలో ఈ సామర్థ్యాన్ని మరో మూడు రెట్లు పెంచేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే అన్ని జలాశయాలపై హైడ్రో ప్రాజెక్టులు నిర్మించారు. బొగ్గు, గ్యాస్ నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయి. థర్మల్ ప్లాంట్లు విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుని ఉత్పత్తి చేసుకోవాల్సిన పరిస్థితి. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతోంది. భవిష్యత్‌లో ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్రం గ్రీన్‌ఎనర్జీని పెంచాలని పిలుపునిచ్చింది. సౌరశక్తితో స్వయం సమృద్ధికి పీఎం సూర్యఘర్ యోజనను అమల్లోకి తెచ్చింది. గృహ వినియోగదారులకు సబ్సిడీపై సోలార్ ప్యానళ్లు అందిస్తున్నారు.

> రానున్న రోజుల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచే విధంగా కసరత్తు చేస్తున్నాం. సొంత ఇల్లు కలిగిన ప్రతి వినియోగదారుడు ఇంటిపై ప్యానల్ ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామాల వారీగా సర్వే చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ప్యానల్స్ అందించే యోచన పరిశీలనలో ఉంది.
> \- మధుకుమార్, ట్రాన్స్‌కో ఈఈ, నరసాపురం

కూటమి ప్రభుత్వం విస్తృత ప్రచారం

కేంద్రం ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వినియోగించుకుంది. విద్యుత్ పంపిణీ సంస్థలకు టార్గెట్‌లను పెట్టి సౌర్య విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో గడిచిన ఏడాది కాలంగా ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని వివరించి ప్యానల్‌ను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు ఏ విధంగా తగ్గి ఆదా అవుతుందన్న దానిపై చైతన్యపర్చారు. దీనికి అనుగుణంగా ఏడాది కాలంలో జిల్లావ్యాప్తంగా 11 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని సాధించగలిగారు. ఈ పథకం గ్రామాలుకన్నా పట్టణాల్లోనే ఎక్కువగా వినియోగించుకున్నారు.

మార్చి 16 నుంచి టెన్త్ పరీక్షలు

ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు

భీమవరం రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల తేదీ వచ్చేసింది. వచ్చే ఏడాది మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించేలా విద్యా శాఖ ఖరారు చేసింది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతాయి. వీటికి జిల్లాలోని 23,227 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 12,890, ప్రైవేట్ పాఠశాలల నుంచి 10,337 మంది

తేదీలు.. సబ్జెక్టులు

మార్చి 16	ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 18	సెకండ్ లాంగ్వేజ్
మార్చి 20	ఇంగ్లీష్
మార్చి 23	లెక్కలు
మార్చి 25	ఫిజికల్ సైన్స్
మార్చి 28	బయోలాజికల్ సైన్స్
మార్చి 30	సోషల్ స్టడీస్
మార్చి 31	కాంపొజిట్ కోర్సు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2,
మార్చి 31	ఏఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 1
ఏప్రిల్ 1	ఏఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2,
ఏప్రిల్ 1	ఎస్ఎస్‌ఓ ఒకేషనల్ కోర్సు(థియరీ)

మన డబ్బు.. మన లెక్క



డ్వాక్రాలో సొమ్ములు నొక్కేయడం కుదరదు

- పది సంఘాలకు ఒక ఈ-నారీ
- ప్రతి నెలా ఐవీఆర్‌ఎస్ ద్వారా సభ్యులకు సమాచారం.. రుణం, పొదుపు, వాయిదాల చెల్లింపు వివరాలు వెల్లడి

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

పెనుమంట్ర మండలంలో మహిళా సంఘాల పేరుతో రుణాలు మంజూరు చేసి గత ప్రభుత్వంలో వైసీపీ మహిళా నాయకులు సొమ్ములు నొక్కేశారు. కొందరు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సహకరించారు. గ్రూపుల సొమ్ములు తినేశారంటూ సభ్యులు మొల్లుమన్నారు. పెనుమంట్ర, నత్తా రామేశ్వరం, వీవీ పాలెంలో దాదాపు రూ.60 లక్షలు తినేశారు. తీరా ఆ సొమ్ములను గ్రూపు సభ్యుల నుంచి వాయిదాలు చెల్లించుకున్నారు. స్త్రీ నిధిలో రుణాలకు వడ్డీ ఉండదు. అయినా సరే అదనంగా రెండు వాయిదాలు చెల్లించుకుని సీఆర్‌పీలు తమ సొంతానికి వినియోగించుకున్న సందర్భాలు అనేకం. ఇటువంటి అవకతవకలు, అక్రమాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మన డబ్బు-మన లెక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఐవీఆర్‌ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించనుంది. తప్పులుంటే నివేదించేలా ఐవీఆర్‌ఎస్‌లోనే సభ్యుల నుంచి వివరాలను కోరనున్నారు. తద్వారా యాప్‌లోనూ, ఐవీఆర్‌ఎస్‌లోనూ ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని సభ్యులకు కల్పించనున్నారు. దీనిపై డ్వాక్రా అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలి. అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలి. మన డబ్బు-మన లెక్కపై ప్రతి గ్రామంలోనూ సభలను ఏర్పాటు చేస్తున్నారు. మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు.

పారదర్శకంగా వాయిదా చెల్లింపులు

సభ్యులు తీసుకున్న రుణాలను మూడేళ్ల కాల పరిమితిలో చెల్లించాలి. ఏడాదికి ఒకసారి చెల్లించే స్వల్ప కాలిక రుణాలు ఉంటున్నాయి. సంఘంలోని సభ్యులు వాయిదాలు చెల్లించేందుకు వెళ్లడం లేదు. సంఘ ప్రతినిధులు వెళుతున్నారు. ఈ క్రమంలో వాయిదాలు సక్రమంగా చెల్లించని సందర్భాలు వున్నాయి. మోసపోయామని గ్రహించేటప్పటికి కాలాతీతమవుతోంది. బాధ్యుల నుంచి రికవరీ చేయలేకపోతున్నారు. కేసులు నమోదు చేస్తున్నారు. రుణాలను మాత్రం మళ్లీ సభ్యుల నుంచే వసూలు చేస్తున్నారు. మన డబ్బు-మన లెక్క కార్యాచరణలోకి వచ్చిన తర్వాత ఇక అటువంటి అవకతవకలకు తావుండదు. చేతి వాటానికి అవకాశం లేదు. ప్రతినెలా ఐవీఆర్ ఎస్‌లో సభ్యులందరికీ సమాచారం రానుంది. మరోవైపు యాప్‌లోనే తమ వాయిదాలు చెల్లింపు, బకాయి సొమ్ము వివరాలను తెలుసుకునే సౌకర్యం ఉంటుంది.

ఈ-నారీలకు బాధ్యతలు

మన డబ్బు - మన లెక్క కార్యకలాపాలు సక్రమంగా సాగాలే ప్రతి పది **(మిగతా 8వ పేజీలో)**



సభలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల, చిత్రంలో కేంద్ర మంత్రి వర్మ, ఎంపీ పాకా, కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే నాయకర్, మాజీ ఎమ్మెల్యే బండారు, టీడీపీ ఇన్‌చార్జ్ రామరాజు

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తాం

- కేంద్ర, రాష్ట్ర మంత్రులు వర్మ, నిమ్మల
- ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం

నరసాపురం టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):మత్స్యకారుల జీవన ప్రమాణాలు, స్థితిగతులు, సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సభకు విప్ నాయకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ 'మత్స్య సంపద వల్ల లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఏటా ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ఆదాయాన్ని మత్స్య ఎగుమతుల వల్ల ఆర్జిస్తోంది. ఆక్వా యూనివర్సిటీని నరసాపురంలోనే కొనసాగిస్తా'మన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 'మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుచేసింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవోను రద్దు చేశాం. మరోసారి వైసీపీ మాటలు నమ్మి ఓటు వేస్తే రాష్ట్రం మరింత అంధకారంలోకి వెళుతుంది. మత్స్యకారులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కొత్తగా మరిన్ని గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తా'మన్నారు. ఎంపీ పాకా సత్యనారాయణ మాట్లాడుతూ తీర ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకోవడంతో మత్స్య సంపద హరించిపోయే ప్రమాదం ఉందన్నారు. విప్ నాయకర్ మాట్లాడుతూ హార్బర్ నిర్మించి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, మత్స్యకారులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి, జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, జానకీరామ్, టీడీపీ ఇన్‌ఛార్జ్ రామరాజు మాట్లాడారు. సబ్సిడీపై రూ.1.70 కోట్ల వేట సామగ్రిని, బోట్లు, వాహనాలను మత్స్యకారులకు అందించారు.

తుఫాన్.. టెన్షన్



పెనుమంట్రలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

పూర్తి కాని మాసూళ్లు.. రైతుల్లో ఆందోళన

- బంగాళాఖాతంలో అల్పపీడనం

పెనుమంట్ర/కాళ్ల/ఏలూరు సిటీ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 22న అల్పపీడనం ఏర్పడనుంది. ఆపై పశ్చిమ వాయువ్య దిశగా పయనించి 24 నాటికి వాయుగుండంగా మారి దక్షిణ బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చెబుతోంది. తదుపరి 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా పయనించే క్రమంలో తుఫాన్‌గా మారి నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించి ఏపీ తీరం వైపునకు దూసుకు రానుందని ఐఎండీ తెలిపింది. ఇది మొంథా తుఫాన్‌లా కాకినాడ-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశాలున్నాయని, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, ఉత్తరాది నుంచి వచ్చే చలిగాలుల ప్రభావంతో తీరం దాటే సమయంలో మార్పులు ఉంటాయని చెబుతున్నారు. కోస్తాపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

రైతుల్లో ఆందోళన

ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్, వర్షాలకు తరచూ నష్టపోతున్నామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మొన్న మొంథా తుఫాన్‌కు రైతుల పంట పొలాలు నష్టపోగా చేతికి వచ్చిన పంట కోత కోసి, ధాన్యం ఆర బోసి రైస్‌మిల్లులకు తరలించాలని ఒక పక్క పనుల్లో నిమగ్నం కాగా అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రైతుల గుండెల్లో అలజడి ప్రారంభమైంది. ఇప్పటికే తుఫాన్ కారణంగా ధాన్యం నల్లమచ్చ వచ్చి పంట దిగుబడి తగ్గిందని పెనుమంట్ర మండలంలోని రైతులు వాపోతున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా తుఫాన్ కారణంగా ధాన్యం ఒబ్బిడి చేసేందుకు రైతులు పనుల్లో నిమగ్నమయ్యారు. వరుణ దేవుడు కనికరిస్తే పంటకు పెట్టిన పెట్టుబడి వస్తుందని లేని పక్షంలో అప్పులే మిగులుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాళ్ల మండలం సీసలి, జక్కరం, కోపల్లె తదితర గ్రామాల్లో వరి కోత మిషన్ల సాయంతో పంటను కోయిస్తున్నారు.

ఏలూరు ఆర్టీసీ బంకు స్కామ్‌పై విచారణకు డిమాండ్

ఏలూరు,నవంబరు 21(ఆంధ్రజ్యోతి):'ఆర్టీసీ పెట్రోల్ బంకులో స్కామ్‌కు సంబంధం లేని ఉద్యోగులకు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలి. అధికారులకు ఒక న్యాయం ఉద్యోగులకు మరో న్యాయం పాటించడం సమంజసంగా లేదు' అని ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరావు ఆరోపించారు. ఏలూరు కపర్థి భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తొమ్మిది మందితో రూ.50 లక్షలను కట్టించి వారిని తప్పించారు. చేయని తప్పుకు డబ్బులు ఎందుకు కట్టాలని ప్రశ్నించిన నలుగురిని అన్యాయంగా సస్పెండ్ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఎవరు తప్పు చేశారో పోలీస్ అధికారులు నిర్ధారించాకే బాధ్యులపై చర్యలుండాలి. లేకపోతే దీనిపై ఉద్యమిస్తాం' అని ఆయన స్పష్టం చేశారు.

హైస్కూలు హెచ్‌ఎం సస్పెన్షన్

ఏలూరు అర్బన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): పీఎం శ్రీ నిధుల దుర్వినియోగం, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్‌ఎంసీ) చైర్‌పర్సన్, సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేయడం వంటి అభియోగాలు రుజువు కావడంతో పెదవేగి మండలం కొప్పాక జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం ఆర్.శైలజను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్య కాకినాడ ఆర్జేడీ జి.నాగమణి ఉత్తర్వులు జారీ చేసినట్టు డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. హెచ్‌ఎంపై వచ్చిన ఆరోపణలపై సమగ్రశిక్ష అభియాన్ ఏఎంవో రామారావు, దెందులూరు ఎంఈవో ప్రసాద్ స్కూలులో విచారణ నిర్వహించి అందజేసిన నివేదిక ఆధారంగా ప్రధానోపాధ్యాయినిని సస్పెండ్ చేశారని వివరించారు.

సర్పంచ్ చెక్ పవర్ రద్దు

నూజివీడు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):నూజివీడు మండలం ఎంఎన్ పాలెం సర్పంచ్ బోయపాటి మాధవి చెక్ పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ ఉత్తర్వులు జారీచేశారు. 2015-20 మధ్య అప్పటి సర్పంచ్ దాసరి శ్రీరేఖ పదవీ కాలంలో ఎన్ఆర్‌జీఎస్‌లో రోడ్లు, సీసీ రోడ్లు అభివృద్ధి చేశారు. 2021లో మాధవి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ పనులకు విడుదలైన 18 లక్షల 40 వేల 676 రూపాయలను దుర్వినియోగం చేశారంటూ అధికారుల విచారణలో నిర్ధారణ జరిగింది. దీంతో మాధవి చెక్ పవర్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్ 2వ తేదీ వరకు నిలుపుదల చేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేశారు.

24లోగా రైస్ కార్డులు తీసుకోండి

భీమవరం టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీచేసిన స్మార్ట్ రైస్ కార్డులను ఈ నెల 24లోగా తీసుకోకపోతే వాటిని ప్రభుత్వానికి పంపనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల 51 వేల 332 కార్డులు రాగా, ఇప్పటి వరకు ఐదు లక్షల 21 వేల 395 కార్డులు లబ్ధిదారులకు అందించారు. ఇంకా 29 వేల 937 స్మార్ట్ కార్డులు తహసిల్దార్ కార్యాలయాల్లో వున్నాయి. ఎన్నిసార్లు టాంటాంలు వేయించినా స్మార్ట్ కార్డులు మిగిలిపోవడంతో వాటిని తిరిగి తహసిల్దార్‌కార్యాలయానికి డీలర్లు అందించారు. ఈ నెల 24వ తేదీలోగా స్మార్ట్ కార్డులను లబ్ధిదారులు తీసుకోకుంటే మిగిలిన వాటిని ప్రభుత్వానికి అప్పగించనున్నారు.



ద్వారకాతిరుమల పుష్కరిణి వద్ద పోలి పూజలు చేస్తున్న మహిళలు

పోలి పాడ్యమి పూజలు

ద్వారకాతిరుమల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): గుండెల నిండా భక్తిప్రపత్తులను నింపుకున్న మహిళలు కార్తీక దీపాలను కోనేరులో వదిలారు. కార్తీకమాసం ముగింపు, పోలిపాడ్యమిని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారుజామున మహిళలంతా కలసి కోనేరుల వద్ద చేసిన సందడి పండుగ వాతావరణాన్ని తలపించింది. ద్వారకాతిరుమలలోని శ్రీవారిపుష్కరిణిలో మహిళలు కార్తీక దీపాలను వదిలారు. ముందుగా కోనేరు వద్దకు చేరుకున్న వారంతా కార్తీకపుణ్య స్నానాలను ఆచరించారు. అనంతరం కోనేరు మెట్లవద్ద పసుపు కుంకుమలతో పోలి అమ్మవారికి పూజలు జరిపారు. ఆ తర్వాత అరటి డొప్పలను తెప్పలుగా చేసి అందులో కార్తీక దీపాలను వెలిగించారు. వాటిని పుష్కరిణిలో వదలి నమస్కరించారు. దీంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

శివాలయంలో శిఖర ప్రతిష్ఠ



కలశాలకు పూజలు చేస్తున్న అర్చకులు

క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో దాదాపు రూ.4.50కోట్లతో నిర్మించిన ఆలయ రాజగోపురం, దానిపై శిఖరప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 23 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన, దీక్షాధారణ, యాగశాల సంస్కారం, ప్రధాన దేవత ఆవరణ మండపారాధన తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మందుగా ఆలయ యాగశాలలో గంగాపార్వతీ సమేత శివయ్య ఉత్సవమూర్తులను ఉంచి పూజలు చేశారు. అనంతరం దేవేరుల ముందు గోపురంపై ప్రతిష్ఠించాల్సిన కలశాలను ఉంచి పుష్పాలంకరణ చేశారు. అనంతరం వాటికి అర్చకులు వేదమంత్రోచ్చరణలతో పూజలు చేశారు. ఆదివారం యంత్రస్థాపన ఉదయం గం.9.25లకు యంత్ర సహిత శిఖర ప్రతిష్ఠాపనలు, శ్రీమహాపూర్ణాహుతి హోమం ఆశీర్వచనం జరుగుతాయని ఈవో ఎన్వీ. సత్యన్నారాయణమూర్తి తెలిపారు.



అఘోరాల వేషధారణలో శివ స్వాముల నగర సంకీర్తన

శివమాలధారుల నగర సంకీర్తన

పెనుగొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):సిద్దాంతం గ్రామంలో గురుస్వామి నక్కా సూర్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో 48 రోజులు శివ మాలలు ధరించి దీక్ష పూర్తి చేసుకున్న శివ భక్తులు శుక్రవారం అఘోరాల వేషధారణలతో హరహర మహాదేవ శంభో శంకర అంటూ నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామ వీధులంతా శివనామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులు భజనలు, డప్పుల శబ్దాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. దీక్ష పూర్తి చేసుకున్న శివ స్వాములు శనివారం శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం బయలుదేరనున్నట్లు గురుస్వామి తెలిపారు.



సీజీఆర్ఎఫ్ చెర్మన్ సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

సీజీఆర్ఎఫ్ శిబిరంలో 26 వినతులు

విద్యుత్ సమస్యలపై 1912కు ఫిర్యాదు చేయండి

సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ

ఆచంట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : ఆచంటలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సీజీఆర్ఎఫ్) శిబిరంలో 26 సమస్యలు ప్రజల నుంచి స్వీకరించినట్లు సీజీఆర్ఎఫ్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి బి. సత్యనారాయణ తెలిపారు. ఈ సంవత్సర కాలంలో 1115 సమస్యలు నమోదు కాగా అందులో 920 సమస్యలను పరిష్కరించగా ఇంకా 190 సమస్యలు విచారణ కొనసాగుతున్నాయని తెలిపారు. 123 సమస్యలకు గాను రూ.15 లక్షల 87 వేల 400 రూపాయలు నష్ట పరిహారం ఇప్పించడం జరిగిందని తెలిపారు. సీజీఆర్ఎస్ పరిధిలో శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకు ఉంటుందన్నారు. అలాగే కాలేజీ విద్యార్థులకు గాను 128 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే 1912 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎస్. సుబ్బారావు, మురళీ కృష్ణ, ఏఈ కె. మధు కుమార్, జైనుల్లాహ్, బి.రామకృష్ణ పాల్గొన్నారు.



మొగల్తూరులో థియేటర్ రికార్డులు పరిశీలిస్తున్న జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

మొగల్తూరులో థియేటర్ తనిఖీ

మొగల్తూరు. నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరులోని చెరుకూరి థియేటర్‌ను జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. గతంలో శ్రీదేవి జానకి థియేటర్‌గా ఉన్న ఈ థియేటర్‌ను మరొకరు ఇటీవల కొనుగోలు చేసి చెరకూరి థియేటర్‌గా లైసెన్స్ మంజూరు చేయాలని కోరుతూ యజమానులు జాయింట్ కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో జేసీ, తహసీల్దార్ కె.రాజ్ కిషోర్‌తో కలిసి ఆయన థియేటర్‌ను పరిశీలించేందుకు వచ్చారు. థియేటర్‌లో ఫైర్ సేఫ్టీకి సంబంధించి నిబంధనల ప్రకారం 16 అగ్ని మాపక సిలిండర్‌లు ఉండాల్సి ఉండగా 8 ప్రాంతాల్లో మాత్రమే ఉన్నట్టు గుర్తించామని అన్నారు. టాయ్‌లెట్స్‌కు సంబంధించి పురుషులు, స్త్రీలకు తెలియజేసే బోర్డులు లేకపోవడం, అత్యవసర సమయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు అనుగుణంగా స్థానిక తహసీల్దార్, ఫైర్, పోలీస్ అధికారుల ఫోన్ నంబర్‌లు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. థియేటర్ ప్రాంగణంలో పార్కింగ్ సదుపాయం బాగుందని తాము సూచించిన విధంగా మరో మూడు రోజుల్లో ఏర్పాటు చేసి తమకు వినతిపత్రం అందిస్తే తహసీల్దార్ తనిఖీ చేసిన నివేదిక ఆధారంగా లైసెన్స్ మంజూరు చేస్తామన్నారు.

బాల్య వివాహాలు నివారిద్దాం



ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ

భీమవరం టౌన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ జీరో బాల్యవివాహాలు లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. బాల్య వివాహాల నివారణపై విద్యాశాఖ కమిషనర్ విద్యాశాఖ అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీ చేస్తూ సర్క్యులర్‌ను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో అప్రమత్తత చర్యలు, పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు చేశారు. అందులో ప్రధాన చర్యలు ఇలా ఉన్నాయి.

జిల్లా స్థాయిలో..

జిల్లా స్థాయిలో డిప్యూటీ ఈవోలు, ఎంఈవోలు, ఎన్‌జీవోల ప్రతినిధులతో జిల్లా చైల్డ్ మ్యారేజ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయవలసి ఉంటుంది. నెలనెలా సమీక్ష సమావేశాలు నిర్వహించుకుని వివరాలు సమీకరించుకోవలసి ఉంటుంది. అన్ని పాఠశాలల్లోను బాల్య వివాహాల చట్టంపై పోస్టర్లు, హెల్ప్‌లైన్ నెంబర్లు ప్రదర్శించాలి.

మండల స్థాయిలో..

మండల స్థాయిలో ఎంఈవోలు, అంగన్‌వాడీ సిబ్బంది, పోలీసులు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయంతో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. బాల్య వివాహాలు జరిగే అవకాశాలున్న గ్రామాలను గుర్తించి మండల రిస్క్ లిస్ట్ తయారు చేయాలి. ప్రతి పాఠశాల నుంచి 15 రోజుల విద్యార్థుల హాజరు, రిస్క్ నివేదికలు తెలుసుకోవాలి.

> **హెల్ప్‌లైన్ నంబర్లు**
>
> ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు గురిస్తే... చైల్డ్ లైన్ 1098, 100లకు సమాచారం అందించాలి. ఎక్కడైనా బాల్యవివాహాలను గుర్తించినట్లయితే గంటలోపే సమాచారం అందించవలసి ఉంటుంది. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత బాధ్యులు తీవ్రంగా పరిగణించబడతారు.

పాఠశాల స్థాయిలో..

పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు రిస్క్ ఉన్న విద్యార్థుల గోప్య రిజిస్టర్ నిర్వహణ చేపట్టాలి. పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థి క్లబ్‌లు, ఎన్‌జీవోలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఎంఈవో, పోలీసులకు సమాచారం అందించాలి. విద్యార్థుల హాజరు, పండుగలు, వేసవి సెలవులు, వివాహ సీజన్‌లో ప్రత్యేక పరిశీలన చేయవలసి ఉంటుంది.

ఉపాధ్యాయుల బాధ్యతలు..

పాఠశాలలోని ఉపాధ్యాయులు కూడా బాల్య వివాహాలు అరికట్టడంలో కొన్ని బాధ్యతలను అప్పగించే విధంగా సూచనలు చేశారు. విద్యార్థినీ విద్యార్థుల హాజరు తగ్గడం, వారి ప్రవర్తనలో మార్పులు, నిశ్శబ్దం లాంటివి బాల్యవివాహాల సంకేతంగా గుర్తించాలి. వెంటనే అటువంటి విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులకు తెలియజేయవలసి ఉంటుంది. తరగతుల్లో చట్టాలు, హక్కులు, బాల్య వివాహాల ప్రమాదాలపై పాఠాలు, తల్లిదండ్రుల సమావేశాల్లో అవగాహన వంటివి కల్పించాలి.

కమ్యూనిటీ అవగాహన

గ్రామ, వార్డు స్థాయిలో చైల్డ్ ప్రొటెక్షన్ డ్రైవ్ ప్రతి నెలా నిర్వహించాలి. పాఠశాల నోటీసు బోర్డులు, తరగతి గదుల్లో ఐఈసీ మెటీరియల్స్ పెట్టడం, బాలల హక్కుల వారోత్సవం, జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుంది.

పీఆర్ 126పై నీలినీడలు!

సాగు చేయవద్దంటున్న వ్యవసాయాధికారులు

అధిక దిగుబడులు..సాగుకు రైతుల మొగ్గు



పెదవేగి/ఏలూరు సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పంజాబ్ వెరైటీ రకం పీఆర్ 126 వరి ప్రతికూల వాతావరణాన్ని, తెగుళ్లను తట్టుకుంటుంది. ఆశించిన దిగుబడినిస్తుంది. మిగిలిన వాటికంటే త్వరగా కోతకొస్తుంది. దీంతో చాలా మంది రైతులు రబీలోను పీఆర్ 126 రకం సాగుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఈ రకం ధాన్యం నాణ్యత తక్కువగా ఉంటుందని, గింజ ముక్కలుగా అవుతుందని, ఎగుమతికి అడ్డంకిగా ఉందని ఈ రకం సాగుకు మొగ్గు చూపవద్దని మరోవైపు వ్యవసాయశాఖ చెబుతున్నారు.

ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు, భీమడోలు, పెదవేగి మండలాల్లో ఖరీఫ్‌లో 951 ఎకరాల్లో ఈ పీఆర్ 126 రకం విత్తనం సాగు అయిందని, రబీ సీజన్ నుంచి ఈ వరి రకాన్ని సాగు చేయకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది రాష్ట్రీయ వరి వంగడం కాకపోవడంతో ప్రభుత్వం ఈ వరి రకానికి సబ్సిడీ ఇవ్వడం లేదని చెబుతున్నారు.వచ్చే రబీ సీజన్ నుంచి పీఆర్ 126 రకం పండించవద్దని జిల్లా వ్యవసాయ శాఖ చెబుతోంది. ఇది మన ప్రాంతం రకం కాదని, దానికి ప్రత్యామ్నాయంగా ఉన్న ఎంటీయూ 1121 1282, 1293, 1426 రకాలను సాగు చేయాలని సూచిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇతర రాష్ట్రాల నుంచి పీఆర్ 126 రకం విత్తనం తీసుకువచ్చి సాగు చేశారని, ప్రస్తుతం పండించిన పంటను ధా న్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తారని చెబుతున్నారు. అయితే ఈ రకం పంటకు ఎగుమతులు లేకపో వడంతో సాగు చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు స్పష్టతనివ్వాలి

పీఆర్ 126 రకం సాగుతో ఆర్థికంగా మెరుగైన ఆదాయం ఉంటుందని, తెగుళ్లను తట్టుకుని, తక్కువ సమయంలో కోతకు వస్తుందని రైతులు చెబుతున్నారు. అధికారులు ఈ రకం వంగడం ఎగుమతికి అనుకూలంగా లేదని, సాగు చేయవద్దని సూచిస్తున్నారని, ఈ విషయంలో పూర్తిస్థాయిలో స్పష్టత నివ్వాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ రైతులతో కలిసి సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతి అందించారు. ఖరీఫ్‌లో ఎక్కువశాతం మంది పీఆర్ 126 రకం సాగు చేశామని, రబీలో ఈ రకం సాగు వద్దని ఇప్పుడు చెబుతున్నారని, ఇప్పటికే విత్తనాలను సిద్ధం చేసుకున్నామని వాపోతు న్నారు. ఇప్పటికిప్పుడు మరోరకం విత్తనాన్ని సేక రించడానికి సమయం సరిపోదని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

> **పీఆర్ 126 వద్దని సూచిస్తున్నాం**
>
> 'రబీలో పీఆర్ 126 రకం సాగు చేపట్టవద్దని రైతులకు సూచిస్తున్నాం. దిగుబడి పరంగా పీఆర్ 126 మిగిలిన వాటి కంటే మెరుగ్గా ఉంటుంది. ప్రతికూల వాతావరణంలోనూ తట్టుకుని నిలబడుతుంది. దీంతో రైతులు ఈ రకం సాగుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఈ రకం ధాన్యం ముక్కలు అయి ఎగుమతులకు అడ్డంకిగా మారుతోంది. ప్రత్యామ్నాయ వంగడాలపై రైతులు దృష్టి సారించాలి'
>
> - అనిల్‌కుమారి, వ్యవసాయశాఖ ఏలూరు సహాయ సంచాలకురాలు

రైతుల ఖుషీ

- ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సొమ్ములు
- విత్ డ్రాలతో రెండు రోజులుగా బ్యాంకుల వద్ద రద్దీ
- సొమ్ములు పడని రైతులు ఈకేవైసీ చేయించాలి



భీమవరం రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు సరియైన సమయంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం సొమ్ములు పడటంతో రైతులు ఖుషీగా ఉన్నారు. ఈ రెండు రోజుల్లో బ్యాంకుల్లో రైతుల రద్దీ కనిపించింది. రెండో విడతగా రైతుకు రూ.7 వేలు జమ అయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలో లక్షా 3 వేల 761 మంది రైతులకు రూ.68 కోట్ల 97 లక్షలు వారి ఖాతాల్లో దాదాపుగా అందరికీ జమ అయ్యాయి. కొంత మంది రైతులకు మాత్రం పీఎం కిసాన్ సొమ్ములు జమకాలేదు. పీఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీ అవ్వకపోవడంతో రైతు ఆధార్‌కి పట్టాదారు పాస్ బుక్ లింక్ చేయకపోవడం వల్ల సొమ్ములు పడటం లేదు. వీటిని పరిష్కరించుకునే మార్గాలు ఉన్నాయి. ఈకేవైసీ పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం వేలిముద్ర లేదా ఐరిస్ అవకాశం కల్పించింది. మీసేవా కేం ద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో మాత్రమే ఈకేవైసీ చేసుకోవాలి. రైతు ఈకేవైసీ పూర్తి చేసుకున్న 30 రోజుల నుంచి 60 రోజుల్లో ఎన్‌పీసీఐ లింక్ ఉన్న బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ అవుతుంది

పాస్ పుస్తకానికి ఆధార్ లింక్

పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఆధార్ లింక్ చేసుకోవడానికి సచివాలయాలకు వెళ్ళాల్సి ఉంటుంది. డిజిటల్ అసిస్టెంట్ దగ్గర పాస్ పుస్తకానికి ఆధార్ లింక్ అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వాలి. రైతు వేలిముద్ర లేదా ఓటీపీ లింక్‌తో తహసీల్దార్ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. తదుపరి మండల వ్యవసాయ కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ కార్యాలయానికి వెళుతుంది. అప్పుడు లింక్ అవుతుంది.

బ్యాంక్ ఖాతా ఆధార్‌తో లింక్ కావాలి

రైతులకు ఉన్న బ్యాంకు ఖాతాలో ఆధార్‌తో అనుసంధానం కాకపోయినా పీఎం కిసాన్ సొమ్ములు జమ కావు. అందువల్ల రైతు చివరిగా ఓపెన్ చేసిన బ్యాంకు వద్దకు వెళ్ళి ఎన్‌పీసీఐ లింక్ చేసుకోవాలి. లేదా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ నందు కొత్త ఖాతా ఓపెన్ చేసినా ఎన్‌పీసీఐ లింక్ అవుతుంది. ఎన్‌పీసీఐ లింక్ అయ్యింది. 30 రోజుల నుంచి 90 రోజుల్లో వారికి నగదు జమ అవుతుంది.

నామినీ పొలం మార్చుకోవాలి

2019 ఫిబ్రవరి నెల తర్వాత పంట భూమి మ్యూటేషన్ జరిగిన వాటికి కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకానికి అర్హత అవకాశం ఇవ్వలేదు. భర్త లేదా భార్య ఇద్దరిలో ఎవరో ఒకరికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతూ మరణిస్తే వారి నామినీ పొలం మార్చుకుని దరఖాస్తు చేస్తేనే అర్హులుగా గుర్తించబడతారు. ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్ధిదారులు ఉంటే అనుమానంతో వాటికి నగదు నిలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ తర్వాత ఒక్కరే లబ్ధిదారు ఉంటే నగదు జమ చేస్తారు.

గుడ్డు అధరహో!

ఊపిరి పీల్చుకున్న పౌల్ట్రీ రైతులు ..హోల్ సేల్ రూ.6.00.. రిటైల్‌గా రూ.6.50

గుడ్డు ధరలు భారీగా పెరిగాయి. నెల రోజులుగా గుడ్డు ధర పెరుగుతున్నది. గత నెల అక్టోబరు 12వ తేదీ నుంచి 4.80 పైసలు నుంచి క్రమంగా పెరుగుతూ వ చ్చింది. ప్రస్తుతం వరుస నష్టాలు చవి చూస్తున్న రైతులకు పెరిగిన ధరలతో కాస్త ఉపశమనం లభించింది. చలి గాలు ల తీవ్రత ఎక్కువుగా ఉండటం వల్ల ఈ శాన్య రాష్ట్రాల్లో గుడ్డు వినియోగం పెరిగింది. ప్రస్తుతం గుడ్డు ధర 6.00 రూపాయలుగా ఉన్నది. అదే రిటైల్ మార్కెట్‌లో 6.50 రూపాయలు కూడా విక్రయి స్తున్నారు.

తణుకు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): గుడుడ ధర గత వారంలో 5.70 పైసలు వరకు ధర పలికింది. గతంలో బర్డ్ ఫ్లూ వంటి వైరస్‌లతో పాటు వేసవి కాలంలో అనేక ఇబ్బందులను పరిశ్రమ ఎదుర్కొంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టాలు చవి చూశారు. గత వేసవి కాలంలో గుడ్లు దిగుబడి తగ్గడంతో పాటు, కోళ్ల చనిపోవడం వల్ల పౌల్ట్రీ రైతులు తీవ్ర నష్టాలు పాలయ్యారు. ఇప్పుడు పరిస్థితి రైతుకు ఆశాజనకంగా ఉన్నది.

కోటి గుడ్లు ఉత్పత్తి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోటి 30లక్షల కోళ్ల ఉన్నాయి. వాటిలో కోటి 10లక్షలు మాత్రమే గుడ్లు పెడతాయి. గతంతో పోల్చితే ఉత్పత్తి పెరిగింది. గతంలో కేవలం 70నుంచి 75లక్షలు ఉత్పత్తి వస్తే ఇపుడు కోటి పది లక్షలు వరకు పెరిగింది. .

పెరిగిన ఎగుమతులు

గుడ్లు ఉత్పత్తికి అనుగుణంగా ఎగుమతులు బాగానే ఉన్నాయి. ఉభయగోదావరి జిల్లాల నుంచి 60 లారీలు వరకు ఎగుమతి అవుతుంటాయి. ప్రధానంగా బీహార్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు ఎగుమతులు అవుతుంటాయి. ఉత్పత్తి అయిన గుడ్లలో 75శాతం ఎగుమతులు పోగా మిగిలిన 25శాతం స్థానికంగా విక్రయాలు జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 260 మంది వరకు రైతులు పరిశ్రమలో కొనసాగుతున్నారు.



> **నిలకడగా గుడ్డు ధర**
>
> 
>
> **వెంకట సుబ్బా రావు, పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు**
>
> ప్రస్తుతం గుడ్డ ధరలు నిలకడగా ఉన్నాయి. ఈ ధరలు వల్ల రైతులకు ఉపశమనం కలుగుతుంది. వేసవి నుంచి చాలా రకాలుగా పరిశ్రమ ఇబ్బ ందులు ఎదుర్కొన్నది. ఇపుడు ధరలు కాస్త పెరిగాయి. ఈ ధరలు కొంత కాలం కొనసాగితే రైతులకు మరింత మేలు కలుగుతుంది.



పాములు ఉన్నాయని ఇంటిగోడపై రాసిన దృశ్యం

పాములున్నాయి జాగ్రత్త!

ఎక్కడైనా ఇంటి గేటు వద్ద కుక్కలు ఉన్నాయి జాగ్రత్త అని, కార్యాలయాల వద్ద, షాపుల వద్ద సీసీ కెమెరా నిఘా ఉంది జాగ్రత్త అని బోర్డులు చూసి ఉంటాం. భీమవరంలో కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే దారిలో ఒక ఇంటి వద్ద పాములు ఉన్నాయి జాగ్రత్త అనే గోడపైన రాసి ఉండటంతో ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. జీఅండ్‌వీ కెనాల్ రోడ్డులో పాత రైస్ మిల్లు దాటిన వెంటనే పాడుబడిన చిన్న ఇల్లు ఉంటుంది. అక్కడ ట్రేలు అమ్మబడును, కొనబడును అనే బోర్డు ఉంటుంది. దాని తోపాటు పాములు ఉన్నాయి జాగ్రత్త అనేది ఎందుకు రాశారో తెలియదు. ఐతే ఇంటి వెనుక అంతా గుబురుగా ఉంటుంది. దీంతో అక్కడ పాముల సంచారం ఎక్కువగా ఉండటంతో ప్రజలను అప్రమత్తం చెయ్యటం కోసం రాశారోలేక ముందు జాగ్రత్తగా రాశారో తెలియదు.

- భీమవరం టౌన్, ఆంధ్రజ్యోతి

తేగలకు ధరాఘాతం



తణుకు రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): సహజ సిద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో లభించే తేగల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, రైతు కూలీలు ఎటువంటి చెల్లింపుల్లేకుండా తాటికాయలను పాతరగా వేసుకుని తేగలు పండించుకునే వారు. కాలక్రమంలో పంట పొలాలు ఇతర అవసరాలకు వినియోగించడం పెరిగిపోవడంతో పొలాల్లో వుండే తాటి చెట్లను తొలగించడం, ఉన్న చెట్లకు కాసే కాయలను కొంత మంది భద్రపర్చి పాతరలు వేయడంతో తేగలకు ధర ఏర్పడింది. ఎన్నో పోషకాలు ఉన్న తేగల వినియోగం కూడా పెరిగింది. దీనితో ఏటా తేగల ధరలు పెరిగిపోతూ వస్తుంది. ఇప్పటి వరకు తేగలు వ్యాపారులు రూ.50, రూ. 100 వరకు గ్రేడ్‌ల వారీగా అమ్మకాలు చేసేవారు. ఈ సంవత్సరం ఈ గ్రేడ్‌లు మారి రూ. 50లు, రూ. 100లతో పాటు కొత్తగా రూ. 150, రూ. 200లకు కూడా తేగల కట్టలు కట్టి అమ్ముతున్నారు. ఒక్కో కట్టకు 10 నుంచి 12 తేగలు ఉంటాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో చవకగా లభించే తేగలు ఇప్పుడు ఖరీదు పెట్టి కొనుగోలు చేయవలసి వస్తుందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

ప్రాథమిక దశలోనే కంటి లోపాలు గుర్తించాలి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఐజీ అశోక్ కుమార్

ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కంటి చూపును కోల్పోతే ప్రపంచాన్ని ఏమి చూడలేమని ప్రపంచంలో ఉండే విశేషాలను గ్రహించలేరని సర్వేంద్రియానాం నయనం ప్రధానమని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. తానా సతీష్ ఫౌండేషన్ ఆధ్వర్య ంలో ఏలూరు అమీనాపేటలో ఉన్న సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులకు నేత్ర సంరక్షణ వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేయగా ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు వారి పిల్లలకు కంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ కంట్లో ఉన్న లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు పొందాలన్నారు. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ మాట్లాడుతూ 8వ తరగతిలో తన కంటి చూపు చూపించుకోవడం వల్ల కంటి అద్దాలు వేసుకోవడంతో ఆ తరువాత ప్రపంచాన్ని చక్కగా చూడగలిగానన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, తానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఏలూరు టీమ్ ఆర్గనైజర్ మారగాని చంద్రకిరణ్, కమిటీ సభ్యులు రాజనాల సాయికిరణ్, ప్రవీణ్, రాజనాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఓఎస్‌డీ సుగుణ

రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

నరసాపురం రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి సాగు చేయాలని ఆక్వా యూనివర్సిటీ ఓఎస్‌డీ సుగుణ అన్నారు. లక్ష్మణేశ్వరం ఆక్వా కాలేజీలో మూడు రోజులుగా జరుగుతున్న రొయ్యల సాగు శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. సదస్సులో పాల్గొన్న రైతులకు ఆమె సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా మంది రైతులు సరైన అవగాహన లేకపోవడం వల్ల యాంటీబయోటిక్ మందులు అధికంగా వాడుతున్నారన్నారు. దీని వల్ల లాభం కన్నా... నష్టాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ల్యాబ్ పరీక్షలు, రొయ్య, చెరువుల ఎంపిక కీలకమన్నారు. శాస్త్రవేత్తలు సూచనలకు అనుగుణంగా రైతులు సాగు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డీన్ డి.మాధవి, వీరభద్రరావు, శ్రావణి పాల్గొన్నారు

గ్రామ/వార్డు సచివాలయాల్లో స్పౌజ్ కోటాలో ఉద్యోగుల బదిలీ

- ఈనెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి
- అంతర్‌జిల్లాల బదిలీలకు గ్రీన్ సిగ్నల్
- ఈనెల 30వ తేదీలోగా బదిలీ ప్రక్రియ పూర్తి

ఏలూరుసిటీ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో స్పౌజ్ కోటాలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అర్హులైన ఉద్యోగులు శుక్రవారం నుంచి ఈనెల 24 వతేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అంతర జిల్లాల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఉద్యోగుల ఖాళీల వివరాలను ప్రకటించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వారీగా పోస్టుల ఖాళీ వివరాలు పరిశీలిస్తే ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 500 వరకు పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిసింది. ఇందులో ఇప్పటివరకు వివిధ శాఖల వారీగా వచ్చిన వివరాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 171, అగ్రికల్చర్ అసిస్టెంట్లు 2, వెల్ఫేర్ అసిస్టెంట్లు 82, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్లు 2, మహిళా పోలీస్‌లు 194, ఫిషరీస్ అసిస్టెంట్లు 11, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేటరీ సెక్రటరీలు 38 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మున్సిపల్ కమిషనర్లు ఈనెల 24వ తేదీన దరఖాస్తులను ప్రాసెస్ చేయటం జరుగుతుంది. ఈనెల 25, 26 వ తేదీల మధ్య దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం పూర్తి చేసి, అభ్యర్థుల తుది సీనియార్టీ జాబితాను ప్రకటిస్తారు. తుది జాబితాలను ఈనెల 26వ తేదీనే జిల్లా కలెక్టర్ పరిశీలించి రాష్ట్ర స్థాయిలోని శాఖాధిపతులకు పంపటం జరుగుతుంది. ఆ దరఖాస్తులను సంబంధిత శాఖాధికారులు రాష్ట్ర స్థాయిలో పరిశీలించి ఈనెల 27, 28 తేదీలలో ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుంది. ఈనెల 29న ఉద్యోగుల బదిలీలకు సంబంధించి తుది జాబితాను ప్రకటిస్తారు. ఏమైనా అభ్యంతరాలు వస్తే ఈనెల 30వ తేదీన పరిష్కరిస్తారు. ఈ రకంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న స్పౌజ్ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ కొనసాగనుంది. అంతర్‌జిల్లాల బదిలీ ప్రక్రియ కావటంతో స్పౌజ్ కోటాలో ఉద్యోగులు ఉమ్మడి జిల్లాల వారీగా ఒక జిల్లానుంచి వేరే జిల్లాకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

నూజివీడులో బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న డీఈవో

నూజివీడు టౌన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్-17 బాస్కెట్ బాల్ పోటీలు నూజివీడులోని బెతస్తా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. ఏలూరు జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా విద్యాశాఖా ధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ, ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడల్లో రాణించి పాఠశాలకు తద్వారా జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు. తొలుత గుంటూరు, విజయనగరం జట్ల మధ్య సాగగా విజయనగరంపై 38-04 తో గుంటూరు విజయం సాధించింది. అనంతరం పశ్చిమ గోదావరిపై చిత్తూరు 19-30 స్కోర్‌తో విజయం సాధింగా తూర్పు గోదావరి, శ్రీకాకుళంపై 31-02 స్కోర్‌తో విజయం సాధించింది. ఇక అనంతపురం-ప్రకాశం జట్ల మధ్య పోటీ ఏకపక్షంగా సాగి 15-0 స్కోర్‌తో అనంతపురం విజయం సాధించింది. కృష్ణా, వైఎస్సార్ కడప మధ్య సాగిన పోటీలో 15-03 స్కోర్‌తో కృష్ణా జట్టు విజయం సాధించింది. ఇక బాలికల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఈస్ట్ గోదావరి శ్రీకాకుళంపై 30-03 స్కోర్‌తో విజయం సాధించగా, వైజాగ్‌పై చిత్తూరు 30-33 స్కోర్‌తో నెల్లూరు వైఎస్సార్ కడపపై 22-10 స్కోర్‌తో, వెస్ట్ గోదావరి విజయనగరంపై 27 - 0 స్కోర్‌తో, కృష్ణా, ప్రకాశంపై 33 - 05 స్కోర్‌తో విజయకేతనం ఎగురవేశాయి.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు సహిష్ట


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్

పెదవేగి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి):దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాల విద్యార్థి సహిష్ట అమ్రిన్ సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 19వ తేదీన ఏలూరు ఆశ్రం కళాశాలలో నిర్వహించిన పోటీల్లో దంతవైద్య కళాశాల విద్యార్థిని సహిష్ట అమ్రిన్ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజెస్ తెలిపారు. ఈ సందర్భంగా దంతవైద్య కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. సౌజ్‌జోన్ వాలీబాల్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలో డిసెంబరు 15వ తేదీ నుంచి 19 వరకు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజెస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.స్లీవరాజు, పీడీ ఎస్.నల్లయ్య అభినందించారు.

జాతీయ యోగా పోటీలకు చంద్రశేఖర్


చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న దృశ్య

తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): విజయవాడలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో మోదుగుగుంట పీడీ బడుగు చంద్రశేఖర్ ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి యో గా పోటీలలో రాష్ట్రం తరపున ఆయన ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎంఈవో వి.హనుమ, ఎంపీడీవో చంద్రశేఖర్, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

అథ్లెటిక్స్ లీగ్ పోటీలు

తణుకు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అస్మిత అండర్-14, 17 బాలికల అథ్లెటిక్స్ లీగ్ పోటీలు తణుకులోని బాలురున్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంకు సూర్యనారాయణ చెప్పారు. అండర్-14 బాలికల పోటీలు హెచ్‌ఎం పద్మావతి ప్రారంభించారు. అండర్-17 బాలికల పోటీలు అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్. సత్యనారాయణ ప్రారంభించారు. సంఘ కోశాధికారి బాబురావు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి 250 మంది క్రీడాకారులు హాజరవ్వగా 33మంది విజేతలుగా నిలిచారని వివరించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఎం నాగరాజ్యం, రజిని, అనంతలక్ష్మి, విజయదుర్గ, స్వరూప పర్యవేక్షించారు

షార్ట్ సర్క్యూట్‌తో హోటల్ దగ్ధం



ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఒక హోటల్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి హోటల్ దగ్ధమైంది. ఏలూరు పాతబస్టాండ్ సమీపంలో సాయిబాబా వెజిటేరియన్ హోటల్‌ను కేతవరపు కేదారేశ్వరరావు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో విద్యుత్ వైర్లు షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో హోటల్‌లో మూడున్నర లక్షల విలువైన సామగ్రి, ఫర్నిచర్ దగ్ధమయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న ఏలూరు ఫైర్‌ఇంజన్లు అక్కడికి వెళ్ళి మంటలను చుట్టుపక్కల భవనాలకు అంటుకోకుండా కాపాడారు.



ఆహ్లాద తీరం... విషాదాల పర్వం

గలగలా ప్రవహించే గోదావరి.. నదికి ఇరువైపులా హరిత హారంలా కొబ్బరితోటలు.. చించినాడ బ్రిడ్జిపై కనువిందు చేసే దృశ్యమిది. ఇక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పలువురు ఈ బ్రిడ్జిపైకి వస్తుంటారు. ముఖ్యంగా యువత బ్రిడ్జిపై ఫొటోలు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇదంతా ఒక పార్శ్వం. ఇలాంటి ఆహ్లాదకరమైన ప్రదేశంలో కొన్నేళ్లుగా తరచూ పలువురు బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆహ్లాదాన్ని పంచే చించినాడ బ్రిడ్జి ఆత్మహత్యలకు వేదికగా నిలుస్తోంది.

- సూసైడ్ స్పాట్‌గా చించినాడ బ్రిడ్జి..
- క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్న వైనం
- పలు ఘటనల్లో లభించని ఆచూకీ
- పోలీసు పర్యవేక్షణ.. ఫెన్సింగ్ ఏర్పాటుకు వినతి



గల్లంతైనవారి ఆచూకీకోసం గోదావరిలో గాలింపు.. బ్రిడ్జిపై తచ్చాడుతున్న యువతికి పోలీసుల కౌన్సెలింగ్(ఫైల్)

(యలమంచిలి-ఆంధ్రజ్యోతి)

చించినాడ బ్రిడ్జి వద్ద ఏడాది పొడవునా, నిత్యం గోదావరిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంటుంది. ఈ ప్రాంతంలో నదిలో లోతు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ ఎవరైనా పడితే వెంటనే గల్లంతవుతున్నారు. ఆత్మహత్యకు పాల్పడే వారు చించి నాడ వారధిపై వదిలివేసిన ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు, ఇతర సామగ్రి ఆధారంగా వివరాలు తెలుసుకోవాల్సి వస్తోంది. ఇలాంటి విషాదకర ఘటన లు తరచుగా జరుగుతుండటంతో బ్రిడ్జిపై ఎవరూ లేకుండా వాహనం లేదా ఇతర వస్తువులు కనపడితే ఎలాంటి విషాదకర వార్త వినాల్సి వస్తుం దోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గల్లంతైన వారి ఆచూ కీ కోసం వివిధ శాఖల అధికా రులు గాలింపు చర్యలు చేపడుతున్నా.. కొన్ని సందర్భాల్లో గుర్తుపట్టని స్థితికి చేరిన తరువాత గానీ మృతదేహాలు దొరకడంలేదు. గోదావరిలో వేటకు వెళ్లిన మత్స్యకారులు, స్థానికులు, పోలీసులు గమనించి తక్ష ణం స్పందించి దూకిన వారిని రక్షించిన ఘటనలు చాలా ఉన్నా యి. అంతేకాక ఒంట రిగా, ఆందోళనతో బ్రిడ్జిపై తచ్చాడుతున్న వారిని పోలీసులు, స్థానికులు గుర్తించి వారికి నచ్చచెప్పి, కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబీకులకు అప్పగించిన సందర్భాలు అనేకం.

ఏడేళ్లలో 53 మంది..

2019 నుంచి 2025వ సంవత్సరంలో ఇప్పటివరకూ ఏడేళ్లలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన మొత్తం 53 మంది ఈ వారధిపై నుంచి గోదావరిలో దూకి ప్రాణాలు పోగొట్టుకున్నారని పోలీసులు చెబు తున్నారు. పోలీసు రికార్డుల ప్రకారం 2019వ సంవత్సరంలో ముగ్గురు, 2020లో నలుగురు, 2021లో 17 మంది, 2022లో అయిదుగురు, 2023లో అయిదుగురు, 2024లో ఏడుగురు, 2025వ సంవత్సరంలో ఇప్పటివరకూ 12 మంది గోదావరిలో దూకి ప్రాణాలు పోగొట్టుకున్నారు.

అత్యంత విషాదకర ఘటనలు..

- 2021లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన భార్యాభర్తలు, వారి కుమారుడు, కుమార్తెలతో కలిసి బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అత్యంత విషాదకరం. వీరి ఆచూకీ కోసం గోదావరిలో సుమారు వారం రోజులపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గాలించగా భార్యాభర్తలు, కుమార్తె మృతదేహాలు లభ్యం కాగా.. కుమారుడి ఆచూకీ లభించకపోవడం వారి బంధువులను కలచివేసింది.
- ఈ నెల 17వ తేదీ రాత్రి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా లక్కవరం గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు, కుమార్తె చించినాడ బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికులను, వారి బంధువులను కలచివేసింది.

గాలింపు కత్తిమీద సామే..

గోదావరి ఉధృతంగా ప్రవహించే జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో గల్లంతైన వారి ఆచూకీ కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది గోదావరిలో గాలింపు చర్యలు చేప ట్టడం కత్తిమీద సాములాంటిదని... వరద ఉధృతిలో గాలించడం ప్రాణాల మీదకు తెచ్చుకోవడమేనని పలువురు స్థానికులు, మత్స్యకారులు పేర్కొంటున్నారు.

రక్షించిన సందర్భాలనేకం..

గత నెల 23వ తేదీన భీమవరానికి చెందిన మహిళ బ్రిడ్జిపై అనుమానాస్పదంగా తచ్చాడుతుం డటంతో బ్రిడ్జిపై హైవే పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న హోం గార్డు శ్రీనివాస్ ఆమెను నిలువరించారు. గోదావరిలో ఆత్మహత్యాయత్నం చేస్తున్న సమయాల్లో చూసిన జాలర్లు, దిండి రిసార్ట్స్ బోట్ సిబ్బంది వారిని రక్షించిన సందర్భాలనేకం.

పర్యవేక్షణతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే మేలు..

చించినాడ బ్రిడ్జి రెయిలింగ్‌కు ఎత్తైన ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తే బ్రిడ్జిపై ఆత్మహత్యలను నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. బ్రిడ్జిపై చెక్‌పోస్టు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో బ్రిడ్జిపై నిరంతరం పోలీసు పర్యవేక్షణ ఉండేలా ఏర్పాటు చేస్తే ఆత్మహత్యలను నివారించ వచ్చని మరికొందరు సూచిస్తున్నారు. ఈ ప్రదేశంలో ఆత్మహత్యలను నివారించేందుకు ప్రభుత్వం దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతి గ్రామానికి గోదావరి జలాలు : ఆరిమిల్లి


దువ్వలో వీధులను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తణుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శుద్ధిచేసిన గోదావరి జలాలను తాగునీరుగా అందించేందుకు రూ. 54 కోట్లతో పైప్ నిర్మించనున్నట్టు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. శుక్రవారం తణుకు రూరల్ మండలం దువ్వలో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడుతూ తణుకు నియోజకవర్గ ప్రజలకు గోదావరి జలాలను అందించేందుకు ధవళేశ్వరం నుంచి 154 కిలో మీటర్ల మేర పైప్ లైన్ నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 48 గ్రామాలకు గోదావరి జలాలను అందిస్తామని చెప్పారు. పైప్‌లైన్ పనులతో పాటు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్ర మంలో బాగంగా గ్రామాల్లో పూర్తి స్థాయి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆరిమిల్లి చెప్పారు. శుక్రవారం దువ్వలో సూపర్ శానిటేషన్ కార్యక్రమంలో ఆయన చీపురు పట్టి వీధులు శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దువ్వలో రూ. 43 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని శుక్రవారం ఆరిమిల్లి ప్రారం భించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తణు కు నియోజకవర్గంలో రూ. 1650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సర్పంచ్ అడ్డా బాబు, ఎంపీపీ రుద్ర ధనరాజు, ఏఎంసీ ఛైర్మన్ శివ, వైస్ ఛైర్మన్ వల్లూరి రామ్మోహన్, టీడీపీ మండల అధ్యక్షు డు ఆత్మకూరి రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు ఘైపాల నాగేశ్వరరావు, దానేశ్వరి ఆలయ ఛైర్మన్ పత్తి రామకృష్ణ, సొసైటీ ఛైర్మన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 13న జాతీయ లోక్ అదాలత్


మాట్లాడుతున్న న్యాయమూర్తి డాక్టర్ లక్ష్మీనారాయణ

భీమవరం క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం గొప్పతనం విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో స్కూల్, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, న్యాయ కళాశాలల విద్యార్థులకు 'భారత రాజ్యాంగం- సామాజిక బాధ్యత' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు భీమవరం మూడవ అదనపు జిల్లా జడ్జి, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ తెలిపారు. పాల్గొన్న విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న విష్ణు ఇంజనీరింగ్ కాలేజీలో మెమోంటో, సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల గురించి, డిసెంబర్ 13 జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం న్యాయమూర్తి పత్రికా సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ 'డిసెంబర్ 13న భీమవరంలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఇప్పటికే న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమావేశాలు పెట్టామని, కోర్టుల్లో తీర్పు వస్తే ఒకరు మాత్రమే నెగ్గుతారు, అదే జాతీయ లోక్ అదాలత్‌లో సుహృద్భావ వాతావరణంలో రాజీ చేసుకుంటే ఇరుపార్టీలు నెగ్గినట్లేనని అన్నారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్‌బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష, 2వ అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ ఎన్.జ్యోతి పాల్గొన్నారు.

క్రైం సమాచారం

రైలు గేట్ వేస్తున్నారన్న హడావుడిలో..

- రెండు మోటార్ సైకిళ్లు ఢీ.. యువకుడి దుర్మరణం

మండవల్లి, నవంబరు21(ఆంధ్రజ్యోతి): మండలంలోని చావలిపాడులో శుక్రవారం రైల్వేగేటు వద్ద రెండు మోటారు సైకిళ్లు ఢీకొని యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి.. కైకలూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ తలారి వెంకటస్వామి, కైకలూరు మండలం ఆలపాడుకు చెందిన పడమటి సత్యనారాయణ(25) కైకలూరు నుంచి మండవల్లి వైపు వస్తున్నారు. రైలు గేటు వేస్తున్నారని ఇద్దరూ వేగంగా మోటారు సైకిళ్లు నడుపుతూ ఒకదానికొకటి ఢీకొనడంతో కిందపడిపోయారు. సత్యనారాయణ తలకు తీవ్ర గాయాలవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందగా, వెంకటస్వామికి తీవ్ర గాయాలవడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

భీమవరం క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జీవితంపై విసుగు చెంది మనస్తాపంతో ఓ మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. భీమవరం టూటౌన్ స్టేషన్ రైటర్ భూషణం తెలిపిన వివరాలివి.. స్థానిక బలుసుమూడికి చెందిన బొద్దూరి సత్యనారాయణ ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అతడికి వున్న ఇద్దరు కుమార్తెలకు వివాహమైంది. చిన్నకుమార్తె బొద్దూరి అపర్ణ (36)కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె హైదరాబాద్‌లో ఉండేది. మూడు రోజుల క్రితం పిల్లలను తీసుకుని భీమవరంలోని తండ్రి ఇంటికి వచ్చింది. ఈనెల 20వ తేదీ సాయంత్రం బాత్‌రూమ్‌లోకి వెళ్లి వీడియో తీసుకుని జీవితం పట్ల విసుగు చెందిందని, మానసిక వేదన కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్టు తండ్రికి పంపించి గడ్డి మందు తాగింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను భీమవరంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆసుపత్రి సమాచారం మేరకు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ భూషణం తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి పురుగుల మందుతాగి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏలూరులోని సీఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీ దగ్గరలోని రైల్వే లోబ్రిడ్జి సమీపంలో డ్రైవాష్ నిర్వహిస్తున్న గంటా వెంకటేశ్వరరావు (38)కి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈనెల 19న ఇంటివద్దే పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి అనంతరం మెరుగైన చికిత్సకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ ఘటనపై త్రీటౌన్ సీఐ వి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

తెలంగాణ మద్యం కలిగిన ఒకరి అరెస్ట్

తణుకు, నవంబరు21(ఆంధ్రజ్యోతి) : విదేశీ, డిఫెన్స్, తెలంగాణ మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మూడో వార్డులో టి.వేమవరం రోడ్డులో నివాసం ఉంటున్న సకినాల వెంకట దుర్గతాతేశ్వరరావు అనుమతులు లేకుండా విదేశీ మద్యం, డిఫెన్స్ మద్యం, తెలంగాణ మద్యం కలిగి ఉండడంతో అరెస్టు చేశామన్నారు. అతడి వద్ద నుంచి 6.75 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పండ్ల వ్యాపారం చేస్తూ, హైదరాబాదు నుంచి మద్యం బాటిళ్లను తీసుకొచ్చి తణుకులో అధిక ధరకు విక్రయిస్తున్నారనే సమాచారంపై అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. దాడులలో ఎస్‌ఐలు బి.లక్ష్మి, ఆర్.మధుబాబు, హెచ్‌సీ శ్రీనివాసు, కానిస్టేబుల్ గంగాధర్, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

పాఠశాల వద్ద పీడీఎస్‌యూ, కేవీపీఎస్, మృతురాలి బంధువుల ఆందోళన



కావ్య మృతదేహం.. సీసీ టీవీ ఫుటేజీని పరిశీలిస్తున్న పోలీసులు

జంగారెడ్డిగూడెం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) :జంగారెడ్డి గూడెంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పొడపాటి కావ్య(15) శుక్రవారం మధ్యాహ్నం తరగతి గదిలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలివి.. జంగారెడ్డిగూడెం మండలంలోని జొన్నవారిగూడెంకు చెందిన పొడపాటి గంగా ధరరావు, ఉషారాణి దంపతులకు ముగ్గురు కుమార్తెలున్నారు. మృతురాలు కావ్య పెద్ద కుమార్తె. ఆమె ఐదో తరగతి నుంచి నుంచి స్థానిక గురుకుల పాఠశాల హాస్టల్‌లోనే చదువుతోంది. రెండో కుమార్తె సౌమ్య అదే గురుకుల పాఠశాలలో ఆరో తరగతి, మూడో కుమార్తె మోక్ష స్వగ్రామంలోనే నాలుగో తరగతి చదువుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామంలో తన తోటి విద్యార్థినులంతా భోజనానికి వెళ్లగా కావ్య తర్వాత వస్తానని చెప్పి.. ప్రతిరోజూ తాను కూర్చునే బెంచీపైకి ఎక్కి చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. ఆమె ఇంకా భోజనానికి రాకపోవడంతో ఆమె స్నేహితులను మెస్ ఇన్‌చార్జి తీసుకురమ్మని పంపించడంతో తరగతిగది వద్దకు వారు వెళ్లగా ఫ్యాన్‌కు వేలాడుతున్న కావ్యను చూసి భయంతో కేకలు వేశారు. ప్రిన్సిపాల్ టి.గంగాభవానీ సెక్యూరిటీ సిబ్బంది సాయంతో కిందకు దింపి అంబులెన్సులో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సీఐ ఎంవీ సుభాష్, ఎస్‌ఐ ఎన్‌వీ.ప్రసాద్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రిన్సిపాల్ గంగాభవానీతో పాటు మహిళా ఉపాధ్యాయులను, కావ్య స్నేహితులను విచారించారు. బాలిక తల్లి ఉషారాణి కొన్నేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోందని, నిత్యం డయాలసిస్‌తో ఇబ్బంది పడుతుండగా ఆ బాధను చూడలేక చదువు మానేయాలని ఉందని పలుసార్లు చెప్పి బాధపడిందని స్నేహితులు తెలిపారు. సీఐ మాట్లాడుతూ తరగతి గదిలోని సీసీ ఫుటేజీ రికార్డులు పరిశీలించామని, డాగ్ స్క్వాడ్, వేలిముద్రల నిపుణులచే అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామన్నారు. మరోవైపు బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ, కేవీపీఎస్‌తోపాటు మృతురాలి బంధువులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు.

విద్యుత్ వైర్ల రాపిడితో కిందపడిన నిప్పు రవ్వలు

- దగ్ధమైన 37 ఎకరాల వరి గడ్డి.. ఆరు ఎకరాల వరి చేను

ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వరి చేలు మీదుగా ఉన్న విద్యుత్ వైర్లు గాలికి ఒకదానికి ఒకటి తగిలి నిప్పురవ్వలు పడడంతో ఆ పొలంలో అగ్ని ప్రమాదం సంబవించి, నలుగురు రైతులకు భారీ నష్టం జరిగింది. ఏలూరు సమీపంలోని వట్లూరు దగ్గరలో కొమ్మన లక్ష్మీమోహన్ 25 ఎకరాలు, కొమ్మన మురళీకృష్ణకు 12 ఎకరాలు ఉండడంతో వరి చేను కోశారు. ఆ పొలంలో గడ్డి ఉండిపోయింది. ఆ పొలం మీదుగా విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం గాలికి విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి నిప్పు రవ్వలు కిందపడి కొమ్మన లక్ష్మీమోహన్ పొలంలోని ఎండుగడ్డిపై పడడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ మంటలు పక్కనే ఉన్న కొమ్మన మురళీకృష్ణ అనే రైతుకు చెందిన 12 ఎకరాల్లోని వరి గడ్డి దగ్ధమైంది. ఆ మంటలు పక్కనే వరి కోతకోయని జొన్నలగడ్డ నాగరాజుకు చెందిన రెండు ఎకరాలు, నెర్సు ఏడుకొండలు అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాలు దగ్ధమయ్యాయి. సుమారు 10 లక్షల నష్టం వాటిల్లినట్లుగా భావిస్తున్నారు.

పోస్టుమాస్టర్‌పై కేసు నమోదు

పెదవేగి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): డిపాజిట్ సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమచేయకుండా కాజేసిన పోస్టు మాస్టర్‌పై కేసు నమోదు చేశామని పెదవేగి ఎస్‌ఐ కె.రామకృష్ణ తెలిపారు. వేగివాడలోని బ్రాంచి పోస్టాఫీసు పోస్టుమాస్టర్‌గా గతంలో పనిచేసిన తాడిచర్ల గ్రామానికి చెందిన తోట నాగరాజు ప్రజలు కట్టిన డిపాజిట్ సొమ్ములు మొత్తం రూ.7,07,668 సొంత అవసరాలకు వినియోగించాడు. దీనిపై బాధితులు గతంలో పోస్టల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పోస్టల్ శాఖ చర్యలతో దుర్వినియోగం చేసిన సొమ్ములో రూ.6లక్షలు రికవరీ చేశారు. మిగిలిన సొమ్ము తిరిగి చెల్లించలేదు. ఈమేరకు పోస్టల్‌శాఖ ఏలూరు ఇన్‌స్పెక్టర్ డి.శ్రీకాంత్ పెదవేగి పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయడంతో నిందితుడు నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.


'మనోబంధు' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏలూరు జిల్లా ఎస్పీ కిశోర్

మనోబంధు, రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ఏలూరు క్రైం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):మతి స్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించి వైద్య సహాయం అందేలా ఏర్పాటు చేస్తున్న మనోబంధు ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని ఏలూరు జిల్లా ఎస్పీ కిశోర్ అన్నారు. శుక్రవారం ఏలూరులో మనోబంధు ఫౌండేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు జిల్లాలో పోలీస్‌శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ మాట్లాడుతూ గతనెల అక్టోబరు 23 నుంచి మతిస్థిమితం కోల్పోయి, రోడ్లపక్కల తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి ఆశ్రయం కల్పించి, వారికి విశాఖ పట్టణంలో వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ తెలిపారు. ఇటువంటి వారు ఎవరైనా కనిపిస్తే 92465 63738 నంబరుకు తెలియజేయాలన్నారు. మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు బి.సురేశ్ ఈ.సత్యసాయికిరణ్, నారాయణ, రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడిని కాపాడిన వైద్యుడు


కాలు తొలగించి ప్రాణాలు కాపాడిన డాక్టర్ చిన్నికృష్ణ

తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలతో ప్రాణాపాయస్థితిలో ఉన్న క్షతగాత్రుడికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన ఘటన తాడేపల్లిగూడెంలో జరిగింది. పెంటపాడు మండలం రాచర్లలో లారీ ఢీకొట్టడంతో అదే గ్రామానికి చెందిన నాగేశ్వరరావుకు కాలు నుజ్జు నుజ్జయింది. తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచనలతో స్థానిక కూటమి నాయకులు అతడిని తాడేపల్లిగూడెం సాయివెన్నెల ఆసుపత్రికి తరలించి, మూడు ప్యాకెట్ల రక్తం ఎక్కించారు. అనంతరం డాక్టర్ చిన్నికృష్ణకుమార్ మోకాలు కింద వరకు కాలు తొలగించడంతో ప్రాణాపాయం తప్పింది. బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

టిప్పర్ లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు


టిప్పర్‌లారీ బైక్‌ను ఢీకొన్న దృశ్యం

ఏలూరు క్రైం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని అతివేగంగా టిప్పర్ లారీ ఢీకొనడంతో ఆ వ్యక్తి చేయి నుజ్జునుజ్జు అయిపోయింది. ముసునూరు మండలం మడిచర్లకు చెందిన కాటూరి ముత్త య్య(45) తన కుమార్తెను కాలేజీలో దించేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా పాతబస్టాండ్ వద్ద అతివేగంగా ఫైర్‌స్టేషన్ వైపు నుంచి వచ్చిన టిప్పర్ లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్ నుజ్జునుజ్జు కాగా, అతడి కుడి చేయి నుజ్జునుజ్జయింది. అక్కడ ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు. ఈ ఘటనపై ఏలూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అక్రమ మద్యంతో సీజ్ చేసిన కారు వేలం

తణుకు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అక్రమ మద్యం తరలిస్తూ సీజ్ చేసిన కారు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తణుకు ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న తణుకు ఎక్సైజ్ కార్యాలంలో వోక్స్ వేగన్ కారును డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు ఉత్తర్వుల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో వేలం నిర్వహిస్తామన్నారు. వివరాలకు 94908 74538 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి భీమవరం
భీమవరం, ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట, పాలకొల్లు, నరసాపురం

వచ్చే నెల 13న జాతీయ లోక్ అదాలత్

నరసాపురం టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని 10 అదనపు న్యాయమూర్తి వాసంతి అన్నారు. శుక్రవారం కోర్టు హాల్‌లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. క్రిమినల్, ప్రామిసరీ, చెక్‌బౌన్స్‌భూ తగాదాలు వంటి కేసుల్లో ఇరు పార్టీలను సమన్వయపర్చి రాజీ అయ్యేలా చూడాలన్నారు. న్యాయమూర్తి గంగరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పెంటపాడు/ తణుకు/ పాలకొల్లు టౌన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అంగన్వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారులు కోరుతున్నారు. పెంటపాడు మండలంలోని బిళ్ళకుంట (ఎస్సీ), ముక్తేశ్వరం (ఓసీ), ముదునూరు (ఎస్సీ), తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొమ్ముగూడెం(బీసీ-ఏ) గ్రామాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హత కల్గిన వారు ఈనెల 28వ తేదీ సాయంత్రం ప్రత్తిపాడు కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇవ్వాలని సీడీపీవో సరస్వతి తెలిపారు. తణుకు నియోజకవర్గంలో ఇరగవరం ఎస్‌సి గ్రూపు-1, అత్తిలి-14, తణుకులోని సజ్జాపురం-2, సీతానగరం, గోటేరు, దువ్వ, ఉప్పరగూడెం, ఈడూరు, గోటేరు-1, అయినపర్రు-1, అర్జునుడుపాలెం-2 గ్రామాలకు దరఖాస్తున్నట్లు కోరుతున్నట్లు సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి తెలిపారు. 28వ తేదీ సాయంత్రం 5గంటలలోపు తణుకు అన్నక్యాంటీన్ ఎదురుగా ఉన్న కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని చెప్పారు. పాలకొల్లు పట్టణంలోని దేవునితోట, వీరావారి వీధి, చింతలతోట, మండలంలోని పీఎం పల్లి -2, ఉల్లంపర్రు లెప్రసీ కాలనీ, పూలపల్లి ఈదావారి పేట, సాకా వారి పేట, యలమంచిలి మండలం వడ్డిలంక, అరుంధతీ పేటలో, మట్లపాలెం తూర్పు, ఇలపకుర్రు, చించినాడ-2 సెంటర్లలో మొత్తం 13 పోస్టులు ఖాళీ ఉన్నట్టు ఐసీడీఎస్ పీడీ ఉమ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆకివీడు రూరల్ /కాళ్ళ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): చిన కాపవరం విద్యుత్ ఉపకేంద్రంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు. పెదకాపవరం, చినకాపవరం, మహాలక్ష్మీ, రామాయగూడెం, క్షత్రియపురం, తరటావ, గుమ్ములూరు గ్రామాలు, ఆరేడి, క్రొవ్విడి, పాములపర్రులోని ఆక్వా చెరువులు లైన్లలో సరఫరా నిలిపివేస్తారని తెలిపారు. జక్కరంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్ఎన్‌పురం, గాంధీ నగర్, జక్కరం, బొండాడ, బొండాడపేట, ఎల్‌వీఎన్ పురం, వాంద్రం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని సహకరించాలని కోరారు.

క్షీరారాముని ఆదాయం రూ. 38.65 లక్షలు

పాలకొల్లు అర్బన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం నెల రోజుల్లో పంచారామ క్షేత్రం క్షీరా రామలింగేశ్వర స్వామికి భక్తుల ద్వారా 38 లక్షల 65 వేల 826 రూపాయలు ఆదాయం సమకూరిందని ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు. నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.5,93,585, గోవులకు రూ.10.296 , కానుకల రూపేణ రూ 1,328, అభిషేకాల ద్వారా రూ.4,30,500, ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.23,38,650, లడ్డు ప్రసాదం విక్రయాల ద్వారా రూ. 3,53,145, మొత్తంగా రూ.38,65,826 ఆదాయం సమకూరినట్టు ఈవో తెలిపారు.

కుష్టు వ్యాధి నివారణపై ఇంటింటా సర్వే

అత్తిలి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి నివారణపై ఈనెల 30 వరకూ ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. శరీరంపై స్పర్శ లేని రాగిరంగు మచ్చ ఉంటే వెంటనే సిబ్బందికి తెలియ జేయాలన్నారు. ఆరోగ్య సిబ్బందికి ఆశా వర్కర్లకు సహకరించాలని కోరారు.

జుత్తిగలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుమంట్ర, నవంబరు21(ఆంధ్రజ్యోతి): పెనుమంట్ర మండలంలోని జుత్తిగ రైతుసేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు వీరవల్లి రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సర్పంచ్ తమనంపూడి వీరెడ్డి, గొలుగూరి శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సానబోయిన ప్రకాష్, వీరవల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

కలగంపూడిలో ఆక్వా రైతులకు అవగాహన

యలమంచిలి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎంపెడా, నాక్సా సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని కలగంపూడి గ్రామంలో ఆక్వా రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపెడా భీమవరం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ ఆనంద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్‌బాబు, సిఏఏ కన్సల్టెంట్ ఎన్.ఖగేశ్వరరావులు మాట్లాడుతూ ఆక్వాసాగులో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎ.ఎమ్.ఆర్.) ప్రాధాన్యతను, సాగులో అవలంభించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.

29న పాలకొల్లులో ఎల్ఐసీ మహాసభ

పాలకొల్లు అర్బన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఉద్యోగుల రాజమండ్రి డివిజన్ మహాసభ ఈనెల 29వ తేదీ శనివారం పాలకొల్లులో జరగనున్న దృష్ట్యా శుక్రవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యా లయం వద్ద ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొదండరామ్ పోస్టర్ ఆవిష్కరించారు. సభలకు హైదరాబాద్ నుంచి జోనల్ ఫెడరేషన్ నాయకులు రవీంద్రనాథ్,సతీష్, కిషోర్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

హిందూ సమ్మేళనానికి సమాయత్తం అవ్వండి

తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): హిందూ సమ్మేళనానికి అన్నికులాల వారు సమాయత్తం కావాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కార్యదర్శి ముత్తా రామారావు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన హిందూ సమ్మేళన మొదటి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆహ్వాన కమిటీని ఏర్పాటుచేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఈతకోట తాతాజి, వాసవీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణ, కాపునాడు పట్టణ అధ్యక్షుడు మాకా శ్రీనివాస్, సుంకవల్లి రామకృష్ణలతో కమిటీని ఏర్పాటు చేశారు.

స్వామి జ్ఞానానంద 129వ జయంతి



భీమవరం టౌన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సెయింట్ అండ్ సైంటిస్ట్ ప్రపంచ మేధావి డాక్టర్ స్వామి జ్ఞానానంద 129వ జయంతి, భగవాన్ సత్య సాయిబాబా 100వ జయంతి మహోత్సవాన్ని ఉద్ధరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆనంద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఐఎంఏ మాజీ అధ్యక్షులు కనుమూరి సత్యనారాయణరాజు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు రాయప్రోలు చలపతి, నరసింహరాజు, స్వామి జ్ఞానానంద కుటుంబ సభ్యులు డాక్టర్ భూపతిరాజు సురేంద్ర వర్మ జ్యోతి వెలిగించారు. శ్రీరాంపురం సత్యసాయి ఆలయం నుంచి ఆనంద ఫంక్షన్ హాల్ వరకు పల్లకీపై శోభాయాత్ర నిర్వహించారు.

మన డబ్బు.. మన లెక్క

(ఐదో పేజీ తరువాయి)

గ్రూపులకు ఈ-నారీలను నియమించనున్నారు. సంఘాల్లో క్రియాశీలంగా ఉంటున్న వారిని ఈ-నారీలుగా ఎంపిక చేస్తారు. ప్రస్తుతం సీఆర్‌పీలు అన్ని వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఇకపై ఈ-నారీలు మన డబ్బు-మన లెక్కలో బాధ్యతాయుతంగా వ్యవహించనున్నారు. జిల్లాలో ఈ ఏడాది రూ.1,100 కోట్లు రుణాలు ఇవ్వడానికి డీఆర్‌డీఏ సంకల్పించింది. గతంలో రూ.3 వేల కోట్ల వరకు రుణాలు తీసుకున్న సందర్భాలున్నాయి. ఈసారి మైక్రో క్రెడిట్ ప్లాన్‌ను అమలు చేశారు. సభ్యులకు అవసరమైన రుణాలను మాత్రమే మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. బ్యాంకులు ఇప్పుడిప్పుడే వేగం పెంచాయి.జిల్లాలో 29,959 మహిళా సంఘాలు క్రియాశీలంగా ఉన్నాయి. దాదాపు 3,12,125 మంది సభ్యులున్నారు. వారికి 899 మంది వీవోలు సేవలు అందిస్తున్నారు. ఇకపై ఈ-నారీలు ముఖ్య పాత్ర వహించనున్నారు. రుణాలు తీసుకోవడం, వాయిదాలు చెల్లింపు అంతా జవాబుదారితనంతో ఉండేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.





వినతులు స్వీకరిస్తున్న షరీఫ్, పొత్తూరి, కొల్లు.. తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయంలో అర్జీలను స్వీకరిస్తున్న వలవల బాబ్జి .. భీమవరంలో ఎమ్మెల్యే అంజిబాబు

ప్రతీ అర్జీకి పరిష్కారం

ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించిన కూటమి నేతలు

నరసాపురం టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ మైనార్టీ సలహాదారు ఎంఏ షరీఫ్ అన్నారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి రామరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొవ్వలి నాయుడు, మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి 208 వినతులు స్వీకరించారు.షరీఫ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవి, పొలూరి బాబ్జీ, డాక్టర్ రాజ్యలక్ష్మి, మౌలాలీ, నాట్ర నరేష్, వాతాడి ఉమా, నాగిడి రాంబాబు, నల్లూరి సూర్యనారాయణ, శశిదేవి,శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాడేపల్లిగూడెం అర్బన్, (ఆంధ్రజ్యోతి) : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని భవన కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి అన్నారు. తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయం వద్ద ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. బాబ్జి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఆర్జీ రూపంలో ఇస్తే వాటి పరిష్కారం కోసం తగు చర్యలు చేపడతామన్నారు. ఆకాశపు స్వామి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పద్మనాభుని మురళి, ముత్యాల శ్రీనివాస్, చింతకాయల సత్యనారాయణ, అడ్డాల నరిసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొదటి, 3వ శుక్రవారాల్లో వినతులు స్వీకరిస్తా

భీమవరం టౌన్ (ఆంధ్రజ్యోతి) : ప్రతినెలా మొదటి, మూడో శుక్రవారాల్లో ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతులను స్వీకరిస్తానని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) తెలిపారు. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీరవాసరం మండలం బొబ్బనపల్లి గ్రామం నుంచి ప్రజలు సమస్యలను వివరించారు.



పిప్పర మండల టీడీపీ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు

సమస్యల పరిష్కారానికి చర్యలు

గణపవరం (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం పిప్పర టీడీపీ కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కొన్ని మౌలిక సమస్యలను సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.





మినిమించిలిపాడులో పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు ..యలమంచిలిలో పారిశుధ్య పనులు..ఇరగవరంలో

పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

పోడూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంపూర్ణ పారిశుధ్యం నిర్మూలన గ్రామంగా ఎంపికి చేసిన మినిమించిలిపాడులో శుక్రవారం సూపర్ శానిటేషన్ చేపట్టారు. ఈవోపీఆర్డీ పడాల నాగిరెడ్డి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు 30 మంది పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రీన్ వెహికల్స్ ట్రాక్టర్లులో రోడ్లుపైనా, రోడ్లు వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని, చెత్తకుప్పలను తొలగించారు. ఇళ్లల్లోని తడిచెత్త, పొడిచెత్తను సేకరిస్తూ, గృహణులకు పంచాయితీ అధికారులు అవగాహన కల్పించారు. ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం వరకూ సూపర్ శానిటేషన్ చేపట్టి గ్రామాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. సర్పంచ్ రామన వీర్రాజు, గ్రామటీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి ఏసుబాబు పాల్గొన్నారు.

పెనుగొండ,(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునని ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం పెనుగొండలోని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీగా వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో మండలంలోని హరిత రాయబారులతో పరిశుభ్రమైన గ్రామంగా రూపొందించడం జరుగుతుందని ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి అన్నారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పెనుగొండ మండలం వడలి, ములపర్రు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు, డ్వాక్రా మహిళలకు శిక్షణ నిర్వహించారు. డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఆకివీడురూరల్ (ఆంధ్రజ్యోతి): ఆకివీడు మండలంలోని పెదకాపవరంలో 12 ప్రదేశాలు గుర్తించి మండలంలోని మిగిలిన 15 గ్రామాల పారి శుత్య కార్మికులు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రమించి పారిశుధ్యం మెరుగు పరిచారు. డ్రైనేజీలు, రోడ్ల ప్రక్కన చెత్తకుప్పలు తొలగించారు. డీపీవో రామ్ నాథ్‌రెడ్డి, డిఎల్‌పివో దోసిరెడ్డి, సామర్లకోట ఇటీసీ సుశీల, ఎంపీడీవో బాబూరావు, సర్పంచ్ బేబి స్నేతు, ఉపసర్పంచ్, కార్యదర్శి పెద్దిరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్,(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పరిరక్షణపై దృష్టి సారించాలని అప్పుడే గ్రామాల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మెయిన్ రోడ్లు, లోపలి వీధుల్లో రోడ్ల పక్కన పిచ్చిమొక్కలు, చెత్త శుభ్రం చేసి డ్రైయిన్‌లో సిల్ట్, గ్రామంలో ఉన్న చెరువులో చెత్తను శుభ్రం చేయించారు. డిప్యూటి ఎంపీడీవో వెంకటేష్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు రవితేజ, జనసేన గ్రామాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

యలమంచిలి (ఆంధ్రజ్యోతి): యలమంచిలి గ్రామంలో పారిశుధ్య పనులను ఎంపీడీవో ప్రసాద్ పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది పారిశుధ్య కార్మికులు గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ, చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. పంచాయతీ కార్యదర్శులు జి.గంగన్న, పి.రాజశేఖర్, ఎం.హరిప్రసాద్, ఎ.మల్లేశ్వరరావు, కె.రామారావు తదితరులు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

ఇరగవరం (ఆంధ్రజ్యోతి): ఇరగవరం, అనుమాజిపాలెం, చినరామునిచెరువు, వేండ్రవారిపాలెంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది గ్రామమంతా శానిటేషన్ పనులను చేపట్టారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, ఎపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.





ఆచంటలో కాల్వలో కార్తీక దీపాలు వదులుతున్న భక్తులు.. గణపవరం శివాలయంలో పూజలు.. వలంధర్ రేవులో పోటెత్తిన భక్తులు

ముగిసిన కార్తీకం..భక్తి శ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు

నరసాపురం/ ఆకివీడు/ ఆచంట/ గణపవరం/ మొగల్తూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ముగియడంతో శుక్రవారం భక్తులు పోలిస్వర్గం దీపాలను విడిచి పెట్టారు. నరసాపురం వలంధర్, అమరేశ్వర రేవులు భక్తులతో కిటకిట లాడాయి. గోదావరిలో స్నానమాచరించిన భక్తులు గట్టుపై ఉన్న పరమ శివుడ్ని దర్శించుకుని పూజలు చేశారు. సూర్యోదయం అయ్యేవరకు రద్దీ కనిపించింది. ఆకివీడులో వెంకయ్య వయ్యేరు కాలువ గట్టున మహిళలు పెద్ద సంఖ్యలో దీపారాధనలు చేశారు. అనంతరం పట్టణంలోని శైవ క్షేత్రాలలో ఈశ్వరుడిని దర్శించుకున్నారు. ఆచంటేశ్వరుని ఆలయం వేకువజామున భక్తులతో పోటెత్తింది. అనేక మంది భక్తులు కార్తీక దీపాలు వెలిగించి అనంతరం రామగుండం చెరువులో పాడ్యమి దీపాలు వదిలారు.

గణపవరం, పిప్పర, అర్ధవరం, కేశవరం, జల్లి కాకినాడ, మల్లపురాజుపేట గ్రామాల్లో ప్రవహించే పంటకాల్వలు, చెరువుల్లో పోలి అమా వాస్య స్నానాలు ఆచరించిన మహిళలు దీపాలను విడిచి పెట్టి కార్తీకవ్రత సంకల్పం ముగించారు. మొగల్తూరు పార్వతీ విశ్వేశ్వరస్వామి ఆలయం, వడయార్‌పేట స్వయంభూ లింగేశ్వర వన మల్లిఖార్జుని ఆలయం, కాళీపట్నం కాళికేశ్వరస్వామి, ముత్యాలపల్లి భువనేశ్వరీ సమేత ముక్తేశ్వరస్వామి, పేరుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లోని చంద్ర మౌళేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.



యలమంచిలి గ్రామానికి అంబులెన్స్, కైలాసరథం

యలమంచిలి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాము పుట్టిన ఊరికి సేవ చేయలనే తలంపుతో యలమంచిలి గ్రామానికి చెందిన తాళ్లూరి శ్రీనివాస్ (వైజాగ్ బుజ్జి), భాగవతుల శాంతమూర్తిలు సుమారు రూ.22.50 లక్షలు వెచ్చించి యలమంచిలి గ్రామానికి అంబులెన్స్, కైలాసరథం వాహనాలను సమకూర్చారు. శుక్రవారం స్థానిక మూలస్థానేశ్వరీ అమ్మవారి ఆలయం ఆవరణలో వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి ప్రజలు వినియోగించుకునేందుకు అందుబాటులో ఉంచారు.తాళ్లూరి రాజు, సిద్ధాని రాము, బొప్పన రాంబాబు, తమ్మినీడి శ్రీనివాస్, గొడబ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మొగల్తూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జగన్నాధపురం పంచాయతీ పరిధి దారితిప్పలో పేకాట శిబిరంపై గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మొగల్తూరు పోలీసులు దాడి చేశారు. 9 మందిని అదుపులోకి తీసుకుని రూ.25,660 నగదు, 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ వై.నాగలక్ష్మీ తెలిపారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



కాళ్ళ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) :భర్త కనిపించట్లేదు అంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు కాళ్ళ పోలీసులు శుక్రవారం తెలిపారు. జక్కరం గ్రామానికి చెందిన తమ్మా నాగభూషణం (48) మతిస్థిమితం సరిగ్గా లేక మందులు వాడుతున్నాడు. ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. దీనిపై అతని భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసిట్లు తెలిపారు.



పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజేతలైన విద్యార్థులతో మానవత సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

సుమతీ శతక పద్య పోటీల విజేతలకు బహుమతులు

తణుకు రూరల్,నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తణుకు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు సుమతీ శతకం పద్యాలపై పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు మానవత సంస్థ కేరీర్ గైడెన్స్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాధాపుష్పావతి తెలిపారు. విజేతలకు తణుకు మండల మానవత సంస్థ చైర్‌పర్సన్ కఠారి శారదాదేవి ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేశారు. మండపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వర్షితశ్రీ ప్రథమ, సింధు ప్రియ ద్వితీయ స్థానాలు, కొమరవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని శైలు తృతీయస్థానం సాధించినట్లు తెలిపారు. మానవత సంస్థ అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు దొరబాబు, సంజయ్ పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు

టీడీపీ పట్టణ,అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం

పాలకొల్లు అర్బన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి లయన్స్ క్లబ్ భవనంలో మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధ్యక్షతన జరిగింది.బ్రాడీపేట నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నూతన కమిటీల కార్యవర్గ సభ్యులచేత మంత్రి డాక్టర్ నిమ్మల ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అధ్యక్షుడిగా గండేటి వెంకటేశ్వరరావు (జివి), కార్యదర్శిగా వల్లభు శ్రీనివాస్, పట్టణ మహిళా, తెలుగు యువత, బీసీ సెల్, ఎస్‌టి, ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, పెచ్చెట్టి బాబు, కర్నేన రోజా రమణి, గౌరు నాయుడు, మహ్మద్ జానీ, మండాది అవినాష్, ధనాని ప్రకాష్, శ్రీనివాస్, గాదె వెంకన్న , గాదె సుబ్బారావు, అల్లం తాతాజీ, వెంకట్, కొల్లు ఉదయ్ పవన్ తదితరులు ఉన్నారు.



తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

సత్యసాయి సేవలు మరువలేనివి

తణుకు/ తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సత్యసాయిబాబా సమా జానికి అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ అన్నారు. శుక్రవారం సత్యసాయిబాబా శత వర్ష జన్మదిన వేడుకల్లో భాగంగా తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పిల్లలకు పాలు, చలికోట్లు, పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న సత్యసాయి అన్నదాన కేంద్రం సందర్శించి సాయికి నివాళుర్పించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, వంటెద్దు రాజా కూటమి నాయకులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.తాడేపల్లిగూడెంలోని సత్యసాయి సేవా మందిరంలో శుక్రవారం 23 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఆకుల నవీన్ బాబా, తోట తిరుపతినాయుడు, సూర్యచంద్రరావు, మల్లికార్జునరావు, శోభనాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొలిశెట్టికి దివ్యాంగుని వినతి



తాడేపల్లిగూడెం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) :తాడేపల్లిగూడెం మండలం ఆరుళ్ల గ్రామానికి చెందిన చిట్టిమణి నాగరాజు కుమారుడు నరసింహరాజు అనే దివ్యాంగునికి రూ.15 వేలు పెన్షన్ రావడం లేదని బంధువులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలిశారు. ఎమ్మెల్యే నేరుగా డీసీహెచ్ఎస్‌తో మాట్లాడారు. ఏపని చేయలేని స్థితిలో ఉన్న దివ్యాంగునికి సదరం క్యాంపులో తక్కువ శాతం వైకల్యాన్ని చూపించడం ద్వారా నరిసింహరాజుకు పూర్తి పెన్షన్ అందడం లేదని సంబంధిత విభాగం అధికారులు స్పందించి న్యాయం చేయాలని సూచించారు.

బీ, సీ గ్రేడ్ విద్యార్థులపై దృష్టి పెట్టాలి : డీఈవో



పెదకాపవరంలోని జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరీక్షిస్తున్న డీఈవో నారాయణ

ఆకివీడురూరల్ నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి బీ, సీ గ్రేడ్ విద్యార్థులపై దృష్టి పెట్టాలని డీఈవో నారాయణ అన్నారు. ఆకివీడు మండలం పెదకాపవరం జడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు 100 రోజులు యాక్షన్ ప్రోగ్రాం అమలు చేసి బీ, సీ గ్రేడ్ విద్యార్థులను ఏ గ్రేడ్‌కు తీసుకురావాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేశారు. ఎంఈవోలు రవీంద్ర, సీతారామయ్య, హెచ్ఎం సత్యనారాయణ , సీఆర్పీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

పెంటపాడు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. మీనవల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఏపీవో ఆశీర్వాదం, ఎంఈవో శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్ఎం రాజ్‌కుమార్, సీఆర్‌పీ వాసు తదితరులు పాల్గొన్నారు.



పొరుగు వారి హక్కుల ఉద్యమం

భీమవరం టౌన్/ ఆకివీడు,నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : భీమవరం జమాతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 21 నుంచి 30 వరకు నిర్వహించనున్న 'పొరుగు వారి హక్కులు' ఆదర్శ పొరుగు వారు- ఆదర్శ సమాజం 'ఉద్యమాన్ని పట్టణ అధ్యక్షుడు షేక్ అస్కరి పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించి, ఆదర్శ సమాజాన్ని నిర్మించే ప్రయత్నాన్ని జమాతే ఇస్లామి హిందూ చేస్తున్నదని జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షహజాద్ అన్నారు. శుక్రవారం ఆకివీడు ఇఖ్రా మదరసాలో ముస్లింలతో కలిసి పొరుగు వారి హక్కుల ఉద్యమం కరపత్రం విడుదల చేశారు.